# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 431 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.06.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## సుప్రీం కోర్టులో ఎస్ బి ఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్ పై విచారణ వాయిదా



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసిన ప్రభాకర్ రావు ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ రద్దు చేయాలని పిటిషన్ వేసిన తెలంగాణ ప్రభుత్వం

## ఉద్దేశపూర్వకంగానే ఆ నివేదికను తొక్కిపెట్టారు సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 5

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ నివేదికను తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. బీఆర్ఎస్ ఉద్దేశపూర్వకంగానే ఆ నివేదికను తొక్కిపెట్టారు అని సీఎం అన్నారు. ఈ నివేదికను త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు.

## ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

సీఎం రేవంత్ రెడ్డి నేడు(మంగళవారం) దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లనున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రేపు ఢిల్లీలోని జంతర్ మంతర్లో చేపట్టబోయే ధర్నాలో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

## ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా?



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చించేందుకు నిర్వహించే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఈ సమావేశాలకు ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారా? అనే చర్చ సర్వత్రా మొదలైంది. ఆయన ప్రతిపక్ష హోదాలో కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. అలాగే సభలో జరిగిన ఏ చర్చల్లోనూ పాల్గొనలేదు. అసెంబ్లీ అటెండెన్స్ కోసం మాత్రమే ఆయన వచ్చి వెళ్లారనే విమర్శ...

## తెలంగాణ లోకల్ రిజర్వేషన్‌లపై సుప్రీం కోర్టు విచారణ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 5


లోకల్ రిజర్వేషన్‌లపై తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు తెలంగాణలో వరుసగా 9, 10, 11, 12 తరగతులు చదివితేనే లోకల్ రిజర్వేషన్ వర్తిస్తుందన్న నిబంధనలను సవాల్ చేసిన నీట్ విద్యార్థులు విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం.

## పత్రికలే స్వాతంత్ర్యానికి మూలస్తంభం

### జర్నలిస్టులంతా ధర్మంగా పోరాడే ధర్మ యోధులు

### జర్నలిస్టులకు లేదు కులం మలం

### చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 5:

పత్రికలు – ఇవి కేవలం వార్తల పత్రాలు కాదు. ఇవి చరిత్రను తిరగరాసిన అక్షరయానాలు. భారత స్వాతంత్ర్య సమరంలో పత్రికలు చేసిన పుణ్యకార్యమే ఈ దేశం తమ గళాన్ని, తపనను, త్యాగాన్ని ప్రపంచానికి వినిపించగలిగింది. బ్రిటిష్ పాలకుల దమన పాలనలో కూడా నిజం చెప్పడానికి వెనుకాడని కలం – అది అప్పటి పాత్రికేయుల గర్వకారణం!

గాంధీ 'యంగ్ ఇండియా', తిలక్ 'కేసరి', అంబేద్కర్ 'మూక నాయక', ఫులే 'సత్యశోధక్' వంటి పత్రికలు, దేశ చైతన్యానికి వేదికలు అయ్యాయి. వారు రాసింది కులానికి కాదు – దేశానికి. వారు పోరాడింది మతాల కోసం కాదు – మానవత్వం కోసం. అప్పటి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మేధావులందరూ జర్నలిస్టులే కానీ అప్పుడు కేవలం స్వతంత్రం కోసమే పోరాడిన స్వతంత్ర సమరయోధులు వారికి కావాల్సింది స్వతంత్రం కానీ కులం అనే ప్రస్తావన రాలేదు.

అప్పుడు నాయకులందరూ జర్నలిస్టులే.

వారు అక్షరంలో ఆక్రోశం – ఆవేశంలో ఆత్మవిశ్వాసం పోశారు. వారు కలాన్ని ఆయుధంగా మార్చారు – అవమానాల్ని ఆవేశంగా మలచారు. వారు మతాల కంచెలను, కులాల గోడల్ని దాటి దేశాన్ని ఏకం చేయాలన్న తపనతో రాశారు. అప్పటి జర్నలిజం ఓ ధర్మయుద్ధం!

ఇప్పుడు... ఏం జరుగుతోంది?

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జర్నలిజం విలువలు పెరగాల్సింది. పోయి ఇప్పటి కొంతమంది మీడియా కేంద్రాలు కులాల కుంపట్లకు బానిసలవుతున్నాయి. వార్తలకు నిష్పక్షపాతత లేదని, ఆధారాలకంటే అనుభందాలే ప్రముఖమవుతున్నాయనే ఆవేదన ప్రజల్లో పెరుగుతోంది.

ఈ ప్రశ్న ఇప్పుడు ప్రతిసారి ఎదుట నిలుస్తోంది:

"అప్పటి జర్నలిస్టులకు కులం లేదు, మతం లేదు... అయితే ప్రస్తుత జర్నలిస్టులకు అవన్నీ పట్టింపు ఎందుకు ఉండాలి?"

జర్నలిజం అంటే ఎవరు
ప్రజల బాధను అక్షరంగా మార్చడం
ప్రభుత్వాలను ప్రశ్నించే ధైర్యం
ప్రజాస్వామ్యానికి రక్షణ గోడ
దేశాభివృద్ధికి అద్భుత మార్గదర్శనం
తెలంగాణ ఉద్యమం – పత్రికల మహోన్నత సమరం

తెలంగాణ ఉద్యమ సమయంలో పత్రికలే ప్రజల గళంగా మారాయి. వాటి ద్వారా వెలువడిన కథనాలు, విశ్లేషణలు ఉద్యమానికి ఊపిరివ్వడమే కాకుండా – తెలంగాణ సాధనకే బీజం వేశాయి. అంటే, అక్షరానికి ఉన్న శక్తి రాష్ట్రాన్ని ఆవిర్భవింప చేయగలదు అన్నదానికి తెలంగాణే నిదర్శనం!

జర్నలిస్టులకే పిలుపు!

"జర్నలిస్టులకు కులం లేదు మతం లేదు
సత్యానికి సారధులు – ప్రజల కోసం పోరాడే యోధులు!"

ఈ భావాన్ని ప్రతి పాత్రికేయుడు మనసులో నాటుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని నిలుపుదల చేయాలంటే – జర్నలిస్టు ముందుండాలి, నెపథ్యంలో ఉండకుండా, నిజం వెంటే ఉండాలి.

పత్రికలు ఓ యుగాన్ని మేల్కొల్పేలా – దేశాన్ని గెలిపించాయి. అప్పుడు పత్రికలకి కులం లేదు, మతం లేదు. ప్రస్తుతం ఎందుకు కావాలి..?

జర్నలిజం అంటే ప్రజలకు ధర్మం
జర్నలిస్టులు అంటే ఆ ధర్మానికి వారధులు.
మనందరం ఈ తత్వాన్ని నమ్మాలి – నిలబెట్టాలి – కొనసాగించాలి.
పత్రికలే స్వాతంత్ర్యానికి మూలస్తంభం.
జర్నలిస్టులు – సమాజపు దిశ నిర్దేశించి చక్రపు వలయాలు!

## రేవంత్ రాజకీయం ఆవేశమే లేదు అంతా పక్కా ప్లానే !



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు పడిన బాధలు, చేసిన ఆవేశపూరిత ప్రసంగాలు, ఇప్పుడు బహిరంగసభల్లో ఇస్తున్న ప్రసంగాలు చూస్తే ఆయన తొందరపడతారేమో అని కొంత మంది కంగారు పడుతూ ఉంటారు. కానీ రేవంత్ రెడ్డి రాజకీయాన్ని రాజకీయంగా.. పాలనను పాలనగా చేస్తున్నారు. అదే సమయంలో ఆయన చేయాలనుకున్నది చేస్తున్నారు. పద్దతిగా చేస్తున్నారు. కక్ష సాధింపులన్న ప్రచారం రాకుండా చేస్తున్నారు. రాజకీయంగా ప్రత్యర్థులను చావుదెబ్బ కొట్టడానికి ఏం చేయాలో అది చేస్తున్నారు. కాళేశ్వరం రిపోర్టు విషయంలో రేవంత్ స్లో అండ్ స్టడీ వ్యూహం బీఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరి చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

### ప్రజల్లో చర్చకు కాళేశ్వరం రిపోర్టు

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అడ్డగోలుగా దోచుకున్నారన్న అభిప్రాయాన్ని ప్రజల్లోకి బలంగా నాటడంలో రేవంత్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సక్సెస్ అయ్యారు. ఇపుడు దాన్ని నిరూపించాల్సి ఉంది. నేరుగా కేసులు పెట్టి అరెస్టులు చేస్తే.. అది బ్యాక్ ఫైర్ అవుతుంది. అందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ కు ప్రభుత్వం తరపున సమాచారం ఇచ్చారు. సహజంగానే కేసీఆర్ అన్ని నిబంధనలు ఉల్లంఘించి అంతా తాను అనుకున్నట్లే చేశారు కాబట్టి అదే విషయాన్ని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పారు. బాధ్యులెవరో చెప్పారు. ఇక రేవంత్ ఆట ప్రారంభించారు.

### అసెంబ్లీలో చర్చ – రేవంత్ మాస్టర్ స్ట్రోక్

కాళేశ్వరం రిపోర్టుపై ప్రాథమికమైన అంశాలను ప్రజల ముందు ఉంచారు. పూర్తి రిపోర్టును ప్రజల ముందు ఉంచుతామని అసెంబ్లీలో అందరి అభిప్రాయాలు వింటామన్నారు. అంటే అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదికపై సమగ్రమైన చర్చ జరుగుతుంది. అందులో ఉన్న వన్నీ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవకవతకలే. ఎక్కడెక్కడ కేసీఆర్ ను ఇరికించవచ్చో.. ఎక్కడెక్కడ హరీష్ ను రోడ్డున పడేయవచ్చో చూసుకుని మరీ క్రిమినల్ చర్యలకు ఆదేశిస్తారు. అప్పటికే అసలు విషయాలు అసెంబ్లీ ద్వారా ప్రజలకు చేరిపోతాయి కాబట్టి.. కక్ష సాధింపులన్న ఆలోచనలు.. ఆరోపణలు రావు.

### కేసీఆర్ కూడా ఊహించని వ్యూహాలు

తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ రిటైర్డ్ చాణక్య అయిపోయారు. ఆయన పార్టీని గెలిపించలేకపోయారు. పార్టీ పతనాన్ని అడ్డుకోలేకపోతున్నారు. ఆయనను కూడా కార్నర్ చేసే విధంగా రేవంత్ రెడ్డి కొత్త చాణక్యుడిగా అవతరించారు. రేవంత్ రెడ్డి ఎలాంటి వ్యూహాలు పన్నుతారో అర్థం చేసుకోలేకపోతున్నారు. ఆయనకు కౌంటర్ ఇవ్వడానికి ఏం చేయాలో కూడా తెలుసుకోలేకపోతున్నారు. ఫలితంగా కేటీఆర్ లోని అసహనం.. పరిధులు దాటుతోంది. దాన్ని కూడా రేవంత్ తనకు అనుకూలంగా మల్చుకుంటున్నారు. రేవంత్ ఆగి ఆగి.. కొట్టబోయే దెబ్బలను బీఆర్ఎస్ ఎలా కాచుకుంటుందన్నదే ఇప్పుడు అత్యంత కీలకం.

# భవిత కేంద్రాన్ని ప్రారంభించిన. మండల విద్యాధికారి నిజాముద్దీన్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా కృష్ణ మండలం. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు భవిత కేంద్రాన్ని మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాటలు రాని, చెవులు వినపడని,మానసికంగా వైకల్యం కలిగిన,చదువులో పూర్తిగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వారికి తర్ఫీదు ఇచ్చే కార్యక్రమమే భవిత కేంద్రం ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో మొత్తం 281మంది విద్యార్థులకు గాను దాదాపు 18మంది విద్యార్థులను గుర్తించినట్లు తెలిపారు. వీరందరిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి సూచించారు.. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు వైజనార్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ప్రత్యేక ఉపాధ్యాయురాలు జ్యోతి, సిఆర్పి అమీన్ రెడ్డి, ఉపాధ్యాయులు నరేష్, రవి,భారతి,రవికుమార్, ఆస్మా నిషాత్, పద్మావతమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్




**నివాస్ న్యూస్ ప్రతినిధి అమరచింత మండలం**

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్ గ్రామ సిపిఐ కార్యదర్శి అంజి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండలం కొంకన్వాని పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు నోచుకోని నిరుపేదలను కలిశారు. నర్వ లక్ష్మి, దేవరపల్లి జయమ్మ, లక్ష్మీ, మహేశ్వరి, కుర్వ రాములమ్మ నివాసముంటున్న పూరి గుడిసెలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో తమ గుడిసెలను సైతం కూల్చి వేసుకున్నామని బాధితులు నాయకులతో వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి తీరా ఇవ్వకుండా వారికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఇండ్లు లేని వాళ్ళు స్వయంగా పరిశీలించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అమరచింత ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల ముందు ఆందోళన చేపడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వెంకట్ రెడ్డి, అంకె రాజు, శ్రీను, కురుమన్న, గొల్ల రాజు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అమ్మ పాలు అమృతంతో సమానం

## బిడ్డకు తల్లి మురుపాలు సంజీవిని లాంటిది తల్లిపాల వారోత్సవంలో: సీడీపీఓ పద్మశ్రీ.



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

కొత్తగూడెం మంగళవారము భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మున్సిపల్ పరిధి చిట్టి రామవరం తండా అంగన్వాడి 1,2. కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలులో భాగంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీడీపీఓ పద్మశ్రీ పాల్గొన్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుంచి తల్లిపాలు రక్షిస్తాయని చెప్పారు. మనదేశంలో పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగుతున్న పసికందులు కేవలం 4 శాతం మాత్రమేనని ఇదే పురుగున్న బంగ్లాదేశ్లో 92 శాతం అని గుర్తు చేశారు. ప్రపంచంలో తల్లిపాలుకు ప్రత్యామ్నాయం లేదని తల్లిపాలు అత్యంత విశిష్టమైనవన్నారు.బిడ్డకు తల్లిపాలు పడితే అటు బిడ్డ, ఇటు తల్లి,అనేక వ్యాధుల నుంచి విముక్తులవుతారని చెప్పారు,బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి నుంచి వచ్చే మురుపాలు అమృతంతో సమానమని,బిడ్డను భవిష్యత్తులో షుగర్,అధిక బరువు,ఆస్తమా,వంటి రోగాల నుంచి కాపాడుతాయి అని చెప్పారు.తల్లిపాలు బిడ్డ ఎంత ఎక్కువ కాలం తాగితే అంత బాగా తెలివితేటలు వృద్ధి చెందుతాయని వివరించారు.తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ పద్మశ్రీ స్థానిక, అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, డాక్టర్స్ అజయ్,జి ఎన్ ఎం వర కుమారి,అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి,తులసి బాయ్,హెల్పర్లు మీనా,భవాని,తల్లి పిల్లలు, తల్లులు,గర్భిణీలు, బాలింతలు,కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి:యుఎస్పిసి డిమాండ్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యా రంగ మరియు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చౌక్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మరియు టిపిటిఎఫ్ సంఘాలు పాల్గొనడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంనకు వి.వరలక్ష్మి,జి.హరిలాల్ అధ్యక్ష వర్గంగా ఉండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్,టిపిటిఎఫ్ నుండి ఎం.వెంకటేశ్వర్లు, బి.రాజు పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు చేపట్టాలని,అక్రమ డిప్యుటేషన్లు రద్దు చేయాలని,5571 ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని,బిఈడి అర్హత కలిగిన వారికి కూడా ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలని,2008 కాంట్రాక్టు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం చెల్లించాలని,పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి నివేదిక తెప్పించుకొని 01-07-2023 నుండి అమలు చేయాలని,సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని,జీవో 25ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని,40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని,గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,ప్రమోషన్స్ సందర్భంగా ఉన్నటువంటి అన్ని ఖాళీలను ప్రదర్శించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి సమస్యలతో కూడిన మెమోరాండంను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు టీఎస్ యుటిఎఫ్ నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎం.రాజయ్య వి.వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కృష్ణ, జిల్లా కార్యదర్శిలు ఆర్.రవేష్ కుమార్,ఎన్.విజయ్ కుమార్, బి.రాంబాబు,బి.రాము,ఎస్కే పాషా, ఆశాలత,సత్య శ్రీ,టిపిటిఎఫ్ సంఘం నుండి జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పి.గంగరాజు,జిల్లా కార్యదర్శులు బి.హనుమంతు, డి.ఉమాదేవి,ఎండి ఆసియా సుల్తానా,రాష్ట్ర కౌన్సిలర్స్ బి.ప్రసాద్ రావు, కె.మాధవరెడ్డి,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.రామ్ చంద్,కె.నరసయ్య, బి.రామరాజు,మాధవరెడ్డి, చెన్నారావు పాల్గొన్నారు.

# సచివాలయంలో హోం మంత్రి అనిత కలిసిన మహిళాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు



**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 5**

వివిధ అంశాలపై మంత్రితో చర్చించిన మహిళా ప్రతినిధులు మహిళలు,బాలికల భద్రత,విద్య,ఆరోగ్యంపై చర్చ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవావంటున్న మహిళా సంఘాలు మహిళలకు ప్రభుత్వం అధిక ప్రాదాన్యత ఇస్తుంది మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్న హోం మంత్రి అనిత సచివాలయంలో ఇంకా కొనసాగుతున్న చర్చ

# అమరావతిలో 250 ఎకరాల్లో 'కల్చర్ డిస్ట్రిక్ట్'



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 5**

రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా 250 ఎకరాల్లో 'కల్చర్ డిస్ట్రిక్ట్'ను ఏర్పాటు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తోంది. సింగపూర్కు చెందిన సుర్బానా-జురాంగ్ రూపొందించిన అమరావతి బృహత్ ప్రణాళిక (మాస్టర్లాప్లాన్)లో కృష్ణానదీ తీరంలో కల్చర్ డిస్ట్రిక్ట్ను ప్రతిపాదించారు. దీనికి సీఎం చంద్రబబాబు ఆమోద ముద్ర వేసినట్లు సమాచారం.

# ఏపీలో సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

**మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా కొత్త బార్ పాలసీ**
**మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు... ప్రజల ఆరోగ్యం ముఖ్యం**
**ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం అమ్మకాలతో నష్టం తగ్గించవచ్చు**
**మద్యం కారణంగా పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాలి**
**బార్లలో కూడా గీత వర్గాలకు 10 శాతం షాపులుసిఎం చంద్రబాబు నాయుడు**




**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 5**

మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని,ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉ ందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని. ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

# టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం మెటీరియల్



**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్ట్ 5**

ఆగష్టు 08వ తేదీన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా టీటీడీకి చెందిన 51 ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు సదరు 51 ఆలయాలకు చేరుకున్నాయి. వరలక్ష్మీ వ్రతం రోజున టీటీడీ ఆలయాలలో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న 51 ఆలయాలలో సౌభాగ్యవతులకు గాజులు, శ్రీ పద్మావతి అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, కంకణాలు, పసుపు దారాలు, శ్రీ పద్మావతీ అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను అందించనున్నారు. ఈ సందర్భంగా సుమంగళి ద్రవ్యాలను సౌభాగ్యవతులకు పంపిణీ చేసేందుకు ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించిన 8 లక్షల గాజులు, 1.40 లక్షల కంకణాలు, 1.40 లక్షల పసుపు దారాలు, 1.40 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను సదరు ఆలయాలకు చేరుకున్నాయి. సదరు ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా తిరుపతి నుండి పంపిన సౌభాగ్యం మెటీరియల్ ను సౌభాగ్యవతులకు అందించేందుకు ఆయా ఆలయాల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# డ్రగ్స్ పై ఈగల్ టీం ఉక్కుపాదంహైదరాబాద్ లో రూ. 4 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 5**

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. ఎక్కడికక్కడ తనిఖీలు, మెరుపు దాడులతో డ్రగ్స్ మహమ్మారిని కట్టడి చేస్తోంది ఈగల్ టీం. ఈ క్రమంలో మంగళవారం ( ఆగస్టు 5 ) హైదరాబాద్ లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకుంది ఈగల్ టీం. ఒరిస్సా నుండి హైదరాబాద్ మీదుగా ఉత్తరప్రదేశ్ కు తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించి రూ. 4.2 కోట్ల విలువజేసే 847 కిలోల గంజాయిని చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు. నిందితుల దగ్గర నుంచి బొలెరో వాహనం, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు పోలీసులు.

ఆర్ఎన్సిసి ఖమ్మం, ఈగల్, సైబరాబాద్ నార్కోటిక్ పోలీస్ సిబ్బంది సంయుక్త నిర్వహించిన ఈ ఆపరేషన్ లో తొండుపల్లి దగ్గర బెంగళూరు హైవేపై వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు పోలీసులు. ఈ తనిఖీల్లో ఒక ట్రక్కును పట్టుకున్నామని.. ట్రక్కులో 847 కిలోల గంజాయి పట్టుబడిందని.. గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. 847 కిలోల గంజాయి కొనడానికి యూపీ కి చెందిన షఫీ ఒరిస్సా కు చెందిన రమేష్ సుక్రి అనే వ్యక్తికి ఆర్డర్ ఇచ్చినట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు.

గంజాయి ఆర్డర్ ఇవ్వడానికి షఫీ పది రోజుల క్రితం రాజమండ్రి వచ్చాడని.. రమేష్ సుక్రీ గంజాయి సేకరించి ఖిల్లా ధన, రాజేందర్ బాజింగ్ తో గంజాయి ట్రాన్స్పోర్ట్ చేయించాడని తెలిపారు. బెంగళూరు జాతీయ రహదారిపై షఫీ గంజాయి రిసీవ్ చేసుకోవాల్సి ఉండగా.. షఫీ చేతికి గంజాయి అందడానికి ముందే గంజాయి నీ పట్టుకున్నామని తెలిపారు పోలీసులు. గంజాయి తరలిస్తున్న ట్రక్కులో కత్తులు లాంటి మారణాయుధాలు కూడా లభ్యమయ్యాయని తెలిపారు.

నిందితుడు ఖిల్లా ధనపై 2019లో ఏపీ లో గంజాయి కేసు నమోదయ్యిందని.. ఖిల్లా ధన రాజమండ్రి సెంట్రల్ జైలులో 4 నెలలు శిక్ష అనుభవించారని తెలిపారు. 2025లో ఉత్తరప్రదేశ్కు మూడు సార్లు గంజాయి డెలివరీ చేశాడని.. 350, 500, 600 కిలోల చొప్పున మూడుసార్లు గంజాయి సప్లై చేశాడని గుర్తించామని అన్నారు పోలీసులు. రాజేందర్ బాజింగ్ 2023లో గంజాయి కేసులో అరెస్ట్ అయ్యాడని.. విశాఖపట్నం సెంట్రల్ జైలులో 10 నెలలు గడిపాడని తెలిపారు పోలీసులు.

# డేరా సచ్చా సౌధ చీఫ్కు మరోసారి పెరోల్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చంఢగీఢ్ : అత్యాచారం కేసులో శిక్ష అనుభవిస్తున్న దేరా సచ్చా సౌధ చీఫ్ గుర్మీత్రామ్ రహీమ్ సింగ్కు ఈ ఏడాది మరోసారి పెరోల్ మంజూరైంది. మంగళవారం నుంచి 40 రోజుల వరకూ పెరోల్ మంజూరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ ఏడాది చివరిలో బీహార్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పెరోల్ ఇచ్చారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏప్రిల్లో 21 రోజుల పెరోల్ లభించిన తరువాత గుర్మీత్కు ఇది మరొక పెరోల్. ఈ ఏడాది జనవరిలో ఆయనకు 30 రోజుల పెరోల్ లభించింది. అప్పట్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ పెరోల్ రావడం విశేషం. గత ఏడాది అక్టోబర్ అంటే హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా గుర్మీత్ సింగ్కు 20 రోజుల పెరోల్ లభించింది. ఇద్దరు శిష్యులపై అత్యాచారం చేసిన కేసులో గుర్మీత్కు 20 ఏళ్ల జైలు శిక్షను సిబిఐ ప్రత్యేక కోర్టు విధించింది. హర్యానాలోని రో%ఎ%్ఞతక్లో సునారియా జైల్లో ఈ శిక్షను గుర్మీత్ అనుభవిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భారీగా నిధులు విడుదల!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు5

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇప్పటివరకు 700 కోట్లు జమ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 3.08 లక్షల ఇళ్లలో, 1.77 లక్షల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఈ పథకం కింద అందించే 5 లక్షల సహాయాన్ని నాలుగు దశల్లో, ఇంటి నిర్మాణ దశను బట్టి, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నిన్న ఒక్కరోజే 130 కోట్లను బదిలీ చేసినట్లు అధికారులు తెలిపారు.


# అమరావతిలోని మందడంలో రోడ్ల నిర్మాణంలో అధునాత టెక్నాలజీ.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

"స్టీల్ స్లాగ్" విధానంలో రహదారుల మరమ్మతులను ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం . వ్యర్థాల నుంచి సంపద సృష్టించాలన్న ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా స్టీల్ ప్లాంట్ వ్యర్థాల నుంచి వచ్చిన మిశ్రమాల ద్వారా రహదారుల నిర్మాణం, మరమ్మతులు.


# ఇంజినీరింగ్ రెండో విడత సీట్ల కేటాయింపు వాయిదా



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

పదో తరగతి వరకు ఏపీలో చదివి.. ఇంటర్ తెలంగాణలో చదివిన ముగ్గురు విద్యార్థులను స్థానికులుగా పరిగణించేలా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపును వాయిదా వేశారు. ఆ ముగ్గురు విద్యార్థులను స్థానికులుగాపరిగణించి కౌన్సెలింగ్‌నిర్వహిస్తే అనేక ఇబ్బందులు వస్తాయని పేర్కొంటూసాంకేతిక విద్యాశాఖసీట్ల కేటాయింపునువాయిదావేసింది. అదే సమయంలో స్థానిక, స్థానికేతర రిజర్వేషన్లలో వచ్చే ఇబ్బందులను పేర్కొంటూ మంగళవారం హైకోర్టులో పిటిషన్ వేయాలని నిర్ణయించింది. ఆ పిటిషన్పై న్యాయస్థానం వెలువరించే ఆదేశాలతో కౌన్సెలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. వాస్తవానికి రెండో విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపును సోమవారం పూర్తి చేయాల్సి ఉంది.

# ఉత్తరాఖండ్‌లో భారీ వరదల కారణంగా కొట్టుకుపోయిన ఇళ్లు50 మంది గల్లంతు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

ఉత్తరకాశీ జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఖీర్ గంగా నది.గ్రామాన్ని ముంచెత్తిన వరదలు శిథిలాల కింద చిక్కుకున్న పలువురు కొనసాగుతున్న సహాయక చర్యలు.

# పిల్లలు, పౌష్టికాహారం అందించాలి సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్




అసిఫాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 5

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామంలోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు ,సకాలంలో పోషక విలువకు కలిగిన ఆహారాన్ని అందించాలని, పిల్లలు మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం కలిగిన పిల్లలను గుర్తించి వారికి సకాలంలో పోష్టిక ఆహారం, మందులను అందించి సాధారణ స్థితికి తీసుకవచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలకు పోషక విలువలతో కలిగిన భోజనం అందిస్తున్నందుకు అంగన్వాడీ టీచర్ కమలబాయి ని అభినందించడం జరిగింది

# వీరికి అందని పీఎం కిసాన్ స్కీమ్ డబ్బులుకారణాలు ఏంటో తెలుసా



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పిఎం కిసాన్ పథకం) కింద 20వ విడతగా రూ.20,500 కోట్లను విడుదల చేశారు. 9.7 కోట్లకు పైగా రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.2,000 బదిలీ అయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ నరేంద్ర మోడీ పిఎం కిసాన్ డబ్బును విడుదల చేశారు.

ప్రధానమంత్రి కిసాన్ యోజన అంటే ఏమిటి?

రైతులకు వ్యవసాయంలో సహాయం అందించడానికి ప్రభుత్వం సంవత్సరానికి మూడు సార్లు రూ. 2,000 ఉచితంగా సహాయం అందిస్తుంది. సంవత్సరానికి రూ. 6,000 విడుదల చేస్తుంది. 2019లో కేంద్రం ఈ స్కీమ్‌ను ప్రారంభించింది. ఈ పథకం కింద ఇప్పటివరకు 20 వాయిదాలు విడుదల చేసింది కేంద్రం.

ఈ స్కీమ్‌కు ఎవరు అర్హులు?

వ్యవసాయ భూమి ఉన్న ఏ రైతు అయినా ప్రధానమంత్రి కిసాన్ యోజన లబ్ధిదారుగా మారడానికి అర్హులు.

ఎవరు అనర్హులు?

కింది రైతులు వ్యవసాయ భూమిని కలిగి ఉన్నప్పటికీ, ప్రధాన మంత్రి కిసాన్ యోజనకు అర్హులు కాదు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కుటుంబంలో రాజ్యాంగ పదవిలో ఉన్నవారు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్లు, జిల్లా పంచాయతీ చైర్మన్లు, ప్రభుత్వ అధికారులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, నిపుణులు, ప్రస్తుత లేదా మాజీ సభ్యులకు ఈ పీఎం కిసాన్ స్కీమ్ అందుబాటులో ఉండదు. తల్లిదండ్రులు జీవించి ఉన్నప్పుడు వారి నుండి బదిలీ చేయబడిన భూమిని కలిగి ఉన్న పిల్లలకు కూడా పిఎం కిసాన్ డబ్బు అందదు. కుటుంబంలో భార్యాభర్తలకు ఇద్దరికి పీఎం కిసాన్ రాదు. ఇద్దరిలో ఎవరికో ఒకరికి వస్తుంది. పీఎంకిసాన్ పథకానికి అర్హత కలిగి ఉండి, నమోదు చేసుకున్నప్పటికీ ఈ కేవైసీ చేయని రైతులకు డబ్బు అందదు. లేదా బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయకపోతే డబ్బు అందదు. ఆధార్ ద్వారా పీ.కే వై.సీతో పాటు భూమి పత్రాలను తిరిగి సమర్పించడం తప్పనిసరి. ఇది చేయకపోతే కిసాన్ డబ్బు రాదు.

# నేటి నుంచి ఆర్మీ రిక్రూట్మెంట్!



కాకినాడ నివాస్ న్యూస్ ఆగస్టు 05

ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలనుకుంటున్న యువతకు మంచి అవకాశం. కాకినాడ నగరంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డీఎస్ఏ, మైదానంలో నేటి నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈనెల 20 వరకు ర్యాలీ జరగనున్నది. 12 జిల్లాల నుంచి అభ్యర్థులు పాల్గొనున్నారు. అల్లూరి సీతారామరాజు, అనకా పల్లి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, కోనసీమ, ఎన్టీఆర్, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ జిల్లాల నుంచి అభ్యర్థులు హాజరుకానున్నారు. ఎంట్రన్స్ ఎగ్జామ్ లో పాస్ అయిన 15 వేలు మంది అభ్యర్థులు హాజరుకాను న్నారు. 1.6 కిలోమీటర్ల రన్, మెడికల్ అండ్ ఫిట్ నెస్ టెస్ట్ లు, లాంగ్ జంప్, పుల్ అప్స్, నైన్ ఫీట్ డిచ్ అండ్ జిగ్ జాగ్ ఈవెంట్లు నిర్వహించనున్నది ఆర్మీ. దీనికి సంబంధించిన ఏర్పాట్లను చేశారు అధికారులు.

# తెలంగాణలో త్వరలో అసెంబ్లీ సమావేశాలు!

## కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ నివేదికపై ప్రధాన చర్చ!

హైదరాబాద్, నివాస్ న్యూస్ ఆగస్టు 05

త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్లో నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన అనంతరం అసెంబ్లీని నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది, ప్రధానంగా తెలంగాణలో అత్యంత చర్చనీయాం శంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ కమిషన్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో రూపొం దించిన ఈ నివేదికను రాష్ట్ర మంత్రివర్గం ఆమో దించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం ప్రకటించారు.




సీఎం రేవంత్ మాట్లాడు తూ...కమిషన్ నివేదికలోని ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించాము. ఈ నివేదికను త్వరలోనే తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పార్టీలకు తమ అభిప్రాయా లను వెల్లడించే అవకాశం కల్పిస్తాం అని తెలిపారు.

ఆయన స్పష్టం చేస్తూ..ఈ నివేదిక ఎవరిపైనా కక్షసాధింపు కోసం కాదు. ప్రజాహిత దృష్టితోనే ఈ చర్యలు చేపడుతున్నాం, అన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ఈ నివేదికపై స్పందించారు. ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం ఈ నివేదికను తయారు చేయలేదు. ఇది స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ సమర్పించిన నివేదిక," అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ప్రజలకు స్పష్టత కల్పించడమే ఈ కమిషన్ ఉద్దేశమని పేర్కొన్నారు.

భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ వద్ద కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణంలో జరిగిన తీరుతెన్నులు ప్రజాధన దుర్వినియోగానికి దారితీ శాయి. నిపుణుల విశ్లేషణల ప్రకారం, సుమారు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం ప్రమాదకర స్థితిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించి, కమిషన్ సూచనల అమలుకు తగిన చర్యలు చేపట్టనుంది.

# మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చాను : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎక్కడో ఓ చోట కాంగ్రెస్‌లో విభేదాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీలో మరోసారి విభేదాలు రాజుకున్నాయి. కాంగ్రెస్ పార్టీపై మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని బాంబు పేల్చారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇవాళ మీడియాతో మాట్లాడారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని కుండబద్దలు కొట్టారు. జూనియర్లకు మంత్రిపదవి ఇచ్చి తనను దూరం పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని తెలిపారు. తనకు మంత్రిపదవి ఇస్తారాలేదా అనేది కాంగ్రెస్ పార్టీ ఇష్టమని, అందరిలాగా పదవుల కోసం కాళ్లు పట్టుకునే నైజం తనది కాదని స్పష్టం చేశారు. ఇకపై తాను ఎంత దూరమైనా వెళ్తానని తేల్చి చెప్పారు. మనసు చంపుకుని బతకడం తన వల్ల కాదని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 2022 ఆగస్టు 2న కాంగ్రెస్‌కు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.అనంతరం



2022 ఆగస్టు 21న మునుగోడులో జరిగిన ఆత్మగౌరవ సభలో కేంద్రమంత్రి అమిత్ షా సమక్షంలో భారతీయ జనతాపార్టీ లో చేరారు. రాజగోపాల్ రెడ్డిని జాతీయ కార్యవర్గ సభ్యుడిగా బీజేపీ నియమించింది. కాగా, ఆయన లి2023 అక్టోబరు 25న బీజేపీకి రాజీనామా చేశాడు. తరువాత మళ్లీ అదే సంవత్సరం అక్టోబరు 27న ఢిల్లీలో పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# నువ్వు నిజంగానే దేవుడివయ్యా సూర్యపై ప్రశంసలు





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

నటుడు సూర్య నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ అగరం ఫౌండేషన్. ఈ ఫౌండేషన్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు విద్యాదానం చేస్తున్నారు. కాగా అగరం ఫౌండేషన్ స్థాపించి 15 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా చెన్నైలోని ఒక ప్రైవేట్ కళాశాలలో వేడుకను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నటుడు శివకుమార్, సూర్య, కార్తీ, జ్యోతిక, దర్శకుడు జ్ఞానవేల్, వెట్రిమారన్ నిర్మాత కలైపులి ఎస్ థాను, డ్రమ్స్ శివమణి ప్రముఖులు పాల్గొని, అగరం ఫౌండేషన్ విద్యా సేవలను కొనియాడారు. ఈ వేడుకకు నటుడు, మక్కల్ నీతిమయ్యం పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమలహాసన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా నటుడు సూర్య మాట్లాడుతూ ఇది అగరం ఫౌండేషన్ 15వ వార్షికోత్సవం అని విద్య అనేది ఆయుధం అన్నదే అగరం ఫౌండేషన్ నమ్మకం అని, అది ఈరోజు నిజం అయ్యిందని పేర్కొన్నారు. విద్య అనేది చదువు మాత్రమే కాదని విద్యార్థులకుమన సాంప్రదాయాన్ని నేర్పించేదన్నారు. వారి ప్రతిభను వెలికి తీసే పనిని అగరం ఫౌండేషన్ చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కష్టపడే విద్యార్థులకు అగరం ఫౌండేషన్ విద్యాసేవలు అందిస్తుందని, విద్య ఎంత మార్పు తీసుకొస్తుందన్నది గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు తెలియజేయాలన్నదేఅగరం ఫౌండేషన్ ప్రయత్నం అని సూర్య పేర్కొన్నారు.

15 ఏళ్ల ప్రయాణం..51 మంది వైద్యులు

కాగా అగరం ద్వారా ఈ 15 ఏళ్లలో 51 మంది విద్యార్థులు వైద్యవిద్యను అభ్యసించి, వైద్యులు అయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటి వరకు ఈ సంస్థ నుంచి సుమారు 8 వేలకు పైగానే విద్యార్థులు తమ విద్యను పూర్తి



చేసుకుని వివిధ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. రెట్రో సినిమా లాభాల్లోంచి రూ.10 కోట్లు అగరం ఫౌండేషన్‌కు సూర్య విరాళంగా ఇచ్చారు. పేదవారికి అండగా నిలబడుతున్న సూర్య నిజంగానే దేవుడు అంటూ సోషల్‌మీడియాలో ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కమలహాసన్ మాట్లాడుతూ విద్య,ప్రేమ ఒకే చోట లభించడం సాధ్యం కాదన్నారు. అయితే అది అమ్మ వద్ద, అగరం వద్ద లభిస్తాయన్నారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే వారికి లభించేది ముళ్ల కిరీటాలేన్నారు. తాను విద్యను నేర్చుకునే తీరుతాను, ఇతరులకు నేర్పించే తీరుతాను అనేది ఒక సాగదీత ప్రక్రియగా పేర్కొన్నారు. 2017 తర్వాత విద్యార్థుల వైద్యవిద్య అనేది కొనసాగలేక పోతోందన్నారు. కారణం నీట్ పరీక్ష అని పేర్కొన్నారు. అందుకే నీట్ పరీక్షలు వద్దని తాము చెబుతున్నామన్నారు. అందుకు చట్టాన్ని మార్చే బలం విద్యకే ఉందన్నారు. విద్య అనేది ఈ యుద్ధంలో ఆయుధంగా మాత్రమే కాదని, దేశాన్ని చక్కదిద్దేది కూడా అని అన్నారు. సనాతన సంకెళ్లను, సర్వాధికార సంకెళ్లను నుగ్గు నుగ్గు చేసే ఆయుధం విద్య అని కమలహాసన్ పేర్కొన్నారు.

## మక్తల్.లో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిక్తా.పట్నాయక్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం పరిశీలించారు. రూ.34 కోట్లతో నిర్మిస్తున్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆమె తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను అధికారులను, కాంట్రాక్టర్ను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో, గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొత్తం 10 ఎకరాల స్థలంలో ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

## చందాపురంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న తహశీల్దార్ సురేష్ బాబు



**ఎన్.టి.ఆర్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 5**

నందిగామ పట్టణ శివారులోని చందాపురంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని దేవస్థానం ఛైర్మన్ మరియు ఈవో హైకోర్టు ను ఆశ్రయించారు డాక్యుమెంట్లను పరిశీలించిన కోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న తహశీల్దార్ సురేశ్ బాబు వాటిని నిలిపివేయించారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ అక్రమ నిర్మాణాలు చందాపురం గ్రామంల్లోనేనా లేక నందిగామ పట్టణంలో జరగట్లేదా అన్న రీతిలో ప్రజలు విస్మయానికి గురయ్యి ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా నగర పంచాయతీ అధికారుల అండదండలతోనే ఈ అక్రమ నిర్మాణాలు పుట్టలు పుట్టలుగా వెలుస్తున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక ఈ అక్రమ నిర్మాణాల పాత్రలో మరి నందిగామ నగర పంచాయతీ అధికారులహస్తం ఎంతవరకు ఉందో తెలుసుకొని మీ ముందుకు త్వరలో.

## గణేశ్ నిమజ్జనాలకు డీజే అనుమతి లేదు.ఎస్పీ యోగేష్ గౌతమ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట. జిల్లా లో జరిగే గణేశ్ నిమజ్జన ఊరేగింపులో డీజే లకు అనుమతి లేదని ఎస్పీ యోగేశ్ గౌతమ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ మత పెద్దలతో ఆయన సమావేశం నిర్వహించారు. నిబంధనలను ఉల్లంఘించి డీజే లను వాడితే మండపాల నిర్వాహకులతోపాటు డీజేలపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించాలన్నారు.

## ఢిల్లీలో ఎన్నికల కమిషన్ సమావేశం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

ఢిల్లీలోని నిర్వచన్ సాధన్ ప్రధాన కార్యాలయంలో నేడు(మంగళవారం) మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల కమిషన్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీల నేతలు పాల్గొననున్నారు. ఎన్నికల సంస్కరణలు, ఇప్పటికే ఈసీఐకి సమర్పించిన వివిధ అభ్యర్థనలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిందని అంటాడు.. యాదాద్రి జిల్లాకు పోయి గందమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొడుతాడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

కాళేశ్వరం నీళ్లే గందమల్ల ప్రాజెక్టుకు పోతాయి మల్లన్న సాగర్ నుండి నీళ్లు మూసీలోకి నీళ్లు పోయడానికి రూ.6000 కోట్లకు టెండర్లు ఫైనల్ చేశాడుమల్లన్నసాగర్ ప్రాజెక్టు కాళేశ్వరంలో భాగమే కాళేశ్వరం కూలిందని అబద్దపు మాటలు చెప్పి.. గందమల్లకు కొబ్బరికాయలు కొట్టి, మల్లన్నసాగర్‌కు టెండర్లు ఎలా ఖరారు చేస్తావ్ బిడ్డా రేవంత్ రెడ్డి – మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు


## పిల్లల చిన్నపాటి గొడవకు తండ్రి ప్రాణం పోయేలా కొట్టిన ఓ కుటుంబ తరుపు బంధువులు



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 5**

అనంతపురం జిల్లా శెట్టూరు మండల కేంద్రంలో ఎస్. సి కాలనీలో సోమవారం సాయంత్రం చిన్న పిల్లలు ఆడుకుంటూ ఒకరికొకరు వాదనలు చేసుకొని గొడవపడ్డారు. అది కాస్త తల్లిదండ్రులకు తెలిసి ఇరు కుటుంబాల తల్లిదండ్రులు గొడవలకు దిగారు.దింతో కాలనీలో ఓ ఘర్షణ వాతావరణం నెలకొన్నది ఇంతలోనే ఓ కుటుంబానికి చెందిన బంధువులు వేరొక గ్రామం నుండి శెట్టూరు కు వచ్చి ప్రకాష్ అనే వ్యక్తి పై విచక్షణ రహితంగా 8 మంది పైగా దాడి చేశారు..దాడి చేసే సమయంలో శెట్టూరు పోలిసులకు సమాచారం అందించాలని చూస్తే ఎవ్వరూ స్పందించకపోవడంతో నిస్సహాయ స్థితిలో ప్రకాష్ వాళ్లు కొట్టిన దెబ్బలను తట్టుకోలేక తీవ్రంగా దెబ్బలు తని సృహ తప్పి పోయి పడిపోయాడు..గమనించిన చుట్టుపక్కల వారు ఆసుపత్రికి తరలించారు అప్పటికే ప్రకాష్ మృతి చెందినట్లు తెలిసింది. మృతి చెందిన ప్రకాష్‌కు ఒక భార్య నలుగురు పిల్లలు ఉన్నారు అని సమాచారం...దాడికి పాల్పడి నా భర్త మృతి కారకులైన వారిని అరెస్టు చేసి చట్ట పరంగా శిక్షంచాలని కుటుంబ సభ్యులు భార్య తెలిపారు.


## కాళేశ్వరం'లో బాధ్యులు వీళ్లే ఘోష్ కమిషన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలు, నిర్లక్ష్యం, పాలనా వైఫల్యాలలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 22 మంది పేర్లను ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సిఫార్సు చేసింది. వీరిలో కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్, స్మితా సబర్వాల్, ఎస్.కె.జోషి, మురళీధర్, ఇంజినీర్లు హరిరామ్, వెంకటేశ్వర్లు, నరేందర్, ఫైనాన్స్ కార్యదర్శులు, ఇరిగేషన్ కార్యదర్శులు, కేఐపీసీఎల్ బోర్డు సభ్యులు, ఇతర అధికారులు ఉన్నారు.

## అదే కుట్ర.అదే కుతంత్రం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

నాడు వివేకా హత్య కేసులో చేసినట్లే, నేడు మద్యం స్కాంలో దొరికిపోయాక కూడా జగన్ ఫ్లేట్ ఫిరాయిస్తున్నాడు. వివేకా హత్య జరిగాకా గుండెపోటుతో మరణించారని చెప్పారు. అలాగే నేడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్నేహితుడైన వెంకటేశ్ నాయుడు అంటూ ప్రచారం చేశారు.. ఆధారాలు బయటపడటంతో మళ్లీ దాన్ని రకరకాలుగా డైవర్ట్ చేశారు.చివరకువివేకాని చంద్రబాబుచంపేశారని రాసుకున్నాడు.ఈ రోజుకూడాసాక్షికి చెవిరెడ్డి స్నేహితుడు, చంద్రబాబు మనిషి అయిపోయాడు.

## రైతులకు వెంటనే పరిష్కారం చూపాలని అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 5**






మంగళవారంరోజు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి మేడం ను కలిసి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది జిన్నారంలోని సర్వే నంబర్ ఒకటి, జంగంపేటలోని 376 రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు స్వా ధీనం చేసుకున్నారని, తమకు న్యాయం చేయాలని జిన్నారం, జంగంపేట గ్రామాల రైతులు మాట్లాడుతూ జిన్నారంలోని సర్వేనంబర్ ఒకటితో పాటు జంగంపేటలోని 376 సర్వేనంబర్లోని రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు లే అవుట్లను చేసేం దుకు తమ భూములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తమకు పొజిషన్ చూపటం లేదని తెలిపారు. తమకు ఆరువందల గజాల స్థాలాన్ని కేటా యించని పక్షంలో తమ భూములను తమకుఅప్పజెప్పాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాం డ్ చేస్తున్నారు.జి న్నారం, జంగంపేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించిందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ జంగం పేట్ మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి శ్రీకాంత్ గౌడ్ మహేష్ నర్సారెడ్డి రమేష్ దుర్గయ్య మ్యాదరి విట్టల్ పోచయ్య సామయ్య యాదగిరి మల్లేష్ రాఘవేందర్ రెడ్డి బ్రహ్మేందర్ గౌడ్ నిఖిల్ గౌడ్ మోహన్ అనిల్ మల్లారెడ్డి ఈశ్వరయ్య నర్సింలు నాయకులు రైతులు భారీ ఎత్తున పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది

## జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజురాయితీ లేఖను టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కు అందజేసిన జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి

**జర్నలిస్ట్ ల విజ్ఞప్తికి స్పందించి రాయితీ లేఖను అందజేసిన జిల్లాకలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి, జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER (FAC) :: MAHABUBABAD
Present: Dr. A. Ravinder Reddy, M.Sc, M.Ed, Ph.D
Proc. Rc.No: 2158/B4/2025 Date: 05/08/2025

Sub:- School Education – D.E.O Mahabubabad – Fee concession to the children of working Journalist unions of Mahabubabad District in Private Recognized Schools for the year 2025-26 – Orders issued – Reg.

Ref:- 1. Representation of Journalist union of Mahabubabad dt. 06-06-2025.

0o0

Whereas, the Union of Journalists Mahabubabad District has given a representation duly requesting to provide fee concession to their children studying in Private Schools in the District.

In view of the above, all the Head of Un-Aided Private School managements are hereby informed to provide maximum fee Concession to the children of Journalists who are having accreditation cards for the academic year 2025-26.

Sd/- Dr. A. Ravinder Reddy,
District Educational Officer (FAC)
Mahabubabad

To
All the Correspondents & Heads of Un-Aided Private Schools in Mahabubabad District for necessary action.
Copy to the Journalists unions in Mahabubabad District.
Copy to all the Mandal Educational Officers in the District.

/t.c.f.b.o/

SUPERINTENDENT



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 5**

పాఠశాలల యాజమాన్యాలు ఎక్కడైనా ఇబ్బంది పెట్టినా.., జర్నలిస్ట్ ల పిల్లలకు ఫీజురాయితీ ఇవ్వడానికి నిరాకరించినా, సాకులు చెప్పిన జర్నలిస్ట్ ల పక్షాన సహాయం చేయండని విద్యాలయాల వారికి మౌఖిక ఆదేశాలు ఇవ్వాలని జిల్లావిద్యాశాఖాధికారి రవీందర్ రెడ్డి ని కోరిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలలకు, పాత్రికేయులకు మధ్య స్నేహపూరిత వాతావరణం కొనసాగేలా జర్నలిస్ట్ లకు ఫీజురాయితీ ఇచ్చి సహకరించాలని జిల్లాలోని అన్ని ప్రయివేట్ విద్యాసంస్థలకు విజ్ఞప్తి చేసిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

## డోర్నకల్ నియోజకవర్గమే కాదు. మహబూబాబాద్ జిల్లా ప్రజలు పారిశ్రామిక వేత్తలు కావాలి కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్.

**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు ఐదు**



మహబూబాబాద్ జిల్లా పురోభివృద్ధి కోసం స్థానిక ప్రజలు శ్రమించాలని కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లాకు పలు జాతీయ, రాష్ట్ర రాజదానులు అనుసంధానం అయి ఉన్నందున, వెనుకబడిన ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధితో పాటు, వ్యవసాయ అనుబంధ, చిన్న కుటీర పరిశ్రమలు పెంపొందాలని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పట్టణంలోని కొండాపూర్ లో సోమవారం రోజు జరిగిన "వ్యవసాయంలో శాస్త్రీయ దృక్పధం – అవగాహన ఆలోచన" అనే అంశంపై భూపాల్ నాయక్ ప్రశాంగించారు. ప్రస్తుతం వ్యవసాయం భారంగా బావిస్తూ రైతులు తమ పంట పొలాలు వదిలి పట్టణాలకు వలస పోతున్నారని, వ్యవసాయంలో శాస్త్రీయ దృక్పధం లేక పోవడం, మార్కెట్ సదుపాయం, ఎగుమతి విధానం తెలిక నష్టపోతున్నారని, అటువంటి వారి కోసం కిసాన్ పరివార్ అండగా ఉంటుందని అయన భరోసా ఇచ్చారు. కిసాన్ పరివార్ ఆధ్వర్యంలో కురవి మండలంలోని తన వ్యవసాయ క్షేత్రమే ఒక పరిశోధన స్థానంగా రైతులకు అంకితం చేస్తున్నానని, వ్యవసాయం, పశుపోషణ, జీవాలా పెంపకంలో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా ఆయా రంగాల్లో నిశిష్టతులైన సిబ్బందితో శిక్షణ, సస్య రక్షణ చర్యలు చేపట్టబోతున్నట్లు భూపాల్ నాయక్ వివరించారు. డోర్నకల్ నియోజకవర్గంలోని ఉపాధి మార్గాలు లేని యువతను స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కొన్ని ప్రత్యమ్నాయ మార్గాలు చూపేందుకు నియోజకవర్గంలోని ఒక గ్రామంలోని ఒక వ్యక్తిని ప్రభుత్వం సహాయం, కిసాన్ పరివార్ సహకారంతో కోటి రూపాయల ఋణం అందించి వాళ్లు అందించే ప్రొడాక్ట్ ను కిసాన్ పరివార్ తీసుకొని ఎగుమతి అవకాశం కల్పిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండలలోని రైతులు, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గ సదాశివపేట బిజెపి సీనియర్ నాయకులు నెమలికొండ వేణుమాధవ్ భద్రాద్రి రాము ణ్ణి సన్నిధి కి పాదయాత్ర



**సంగారెడ్డి జిల్లా నిమోస్ న్యూస్ ఆగస్ట్ 5**

కార్యక్రమంలో భాగంగా సదాశివపేట వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు సదాశివపేట పట్టణం నుండి భద్రాచల భద్రాద్రి రాముని వద్దకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి కి శాలువాతో సన్మానించి వారు భద్రాద్రి రాముని పాదయాత్రకు వెళ్తున్న సందర్భంగా సుఖ సంతోషాలుగా జీవించి అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకుంటూ వారి పాదయాత్రలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉ పాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి . జి మల్లేష్ లక్ష్మణ్ గౌడ్ . ప్రవీణ్ యాదవ్ . రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు మరోసారి డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

భారత్‌పై మరిన్ని సుంకాలు విధిస్తామన్న ట్రంప్ రష్యా ఆయిల్ కొంటున్నందుకు భారత్‌పై ట్రంప్ అక్కసు భారత్‌తో బిజినెస్ కష్టంగా మారిందని అసహనం ఇప్పటికే భారత్‌పై 25 శాతం పన్ను వేసిన ట్రంప్.


# కొత్త 'స్మార్ట్' రేషన్ కార్డులను ప్రభుత్వం ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు పంపిణీ చేయనుంది.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

ఏ టి ఎం తరహాలో ఉండే ఈ కార్డులపై ఒకవైపు ప్రభుత్వ అధికారిక చిహ్నం, మరోవైపు కుటుంబ పెద్ద ఫొటో ఉంటాయి. వచ్చే నెల నుంచి ఈ కార్డులపైనే రేషన్ పంపిణీ చేస్తారు. గిరిజన ప్రాంతాల్లో రేషన్ డిపోలకు దూరంగా ఉన్న వారికి ఇంటి వద్దే సరుకులు ఇస్తామని మంత్రి మనోహర్ తెలిపారు. ఇందుకోసం 69 మినీ రేషన్ డిపోలను ఏర్పాటు చేస్తామన్నారు.

# ఆల్టైమ్ రికార్డ్ ఒక్క రోజులో 70 కోట్ల ట్రాన్సాక్షన్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

భారత యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్(యు పి ఐ) సరికొత్త రికార్డు సృష్టించింది. ఈనెల 2న యూపీఐ ద్వారా 70.7 కోట్ల ట్రాన్సాక్షన్స్ నమోదయ్యాయి. 2024 ఏ జి యు లో రోజుకు 50 కోట్లకు చేరిన లావాదేవీలు సరిగ్గా ఏడాదిలోనే 70 కోట్ల మైలురాయిని అధిగమించాయి. మరో ఏడాదిలోగా రోజుకు 100 కోట్ల ట్రాన్సాక్షన్స్ జరగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే దాదాపు 85% డిజిటల్ పేమెంట్స్ యూపీఐ ద్వారానే జరుగుతుండటం విశేషం.

# సినీ కార్మికుల ఆందోళనపై మంత్రి కోమటిరెడ్డి స్పందన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

కార్మికులకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఉంది ఢిల్లీ పర్యటన తర్వాత సినీ కార్మికులతో మాట్లాడతా సినీ ఇండస్ట్రీ అంశాలన్నీ దిల్‌రాజుకు అప్పగించాం సినీ కార్మికుల ఆందోళనపై దిల్‌రాజు చర్చిస్తున్నారు సినిమా టికెట్ల ధరలు పెంచేందుకు అనుమతి ఇస్తున్నాం కార్మికుల డిమాండ్లపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి -మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

# స్మార్ట్ మీటర్లు మాకొద్దు

భీమవరం : ప్రజలపై భారాలు మోపే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని ట్రూఅప్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని ప్రజా ఐక్య వేదిక నేతలు డిమాండ్ చేశారు. భీమవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ప్రజా ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎలక్ట్రికల్ జెఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, ఎఐటియుసి జిల్లా నాయకులు చల్లబోయిన రంగారావు మాట్లాడుతూ ప్రజలపై వేల కోట్ల భారాలు మోపే అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వినియోగించుకున్న విద్యుత్తుకు అదనపు రుసుం ఇప్పుడు చెల్లించాలి అనడం సిగ్గుచేటని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాలు ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ పోరాటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఎఐటియుసి, టియుసిసి నాయకులు లంకా కృష్ణమూర్తి, కొల్లాబత్తుల మహంకాళి మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసి ప్రజలపై భారాలను ఉపసంహరించాలన్నారు.

# మీ బండికి ఇన్సూరెన్స్ ఉందా? జరభద్రం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5**

ఇన్సూరెన్స్ లేని వాహనాలకు విధించే జరిమానాను భారీగా పెంచాలని కేంద్రం యోచిస్తోంది ప్రస్తుతం తొలి సారి పట్టుబడితే 2,000, ఆ తర్వాత 4,000 ఫైన్ వేస్తున్నారు. కొత్త ప్రతిపాదనల ప్రకారం మొదటిసారి పట్టుబడితే ప్రైమరీ ఇన్సూరెన్స్ ప్రీమియానికి 3 రెట్లు, ఆ తర్వాత నుంచి 5 రెట్లు జరిమానా విధిస్తారు. దీనితో పాటు స్పీడ్ లిమిట్స్ సవరించాలని, 55 సంవత్సరాలు పైబడిన వారికి మళ్లీ డ్రైవింగ్ టెస్ట్ పెట్టాలని నిర్ణయించింది.

# కాళ్ల పారాణి ఆరకముందే నవ వధువు ఆత్మహత్య?




**సత్యసాయి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 05**

ఏపీ లోని శ్రీసత్యసాయి జిల్లాలో ఉదయం వివాహం చేసుకొని సాయంత్రం నవ వధువు ఆత్మహత్య చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం సోమందేపల్లి మండల కేంద్రంలో కృష్ణమూర్తి, వరలక్ష్మిఅనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు కూతురు హర్షితా(22)కు కర్నాటకలోని బాగేపల్లి ప్రాంతం దిబ్బూరిపల్లికి చెందిన నాగేంద్రతో హర్షిత వివాహం సోమవారం ఉదయం జరిపించారు. తొలి రాత్రి సోమందేపల్లిలో నిర్వహించేందుకు ఏర్పాట చేశారు. తన గదిలోకి వెళ్లిన వధువు బయటకు రాకపోవడంతో తలుపు తట్టి చూశారు. గదిలో నుంచి ఉలుకు పలుకు లేకపోవడంతో బలవంతంగా డోర్ ఓపెన్ చేశారు. గది పైకప్పుకు వేలాడుతూ కనిపించింది. వెంటనే నవ వధువును స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకుందో ఇప్పటివరకు వివరాలు తెలియలేదు.

# చేతలు మరిచి మాటలకే పరిమితమైన కాంగ్రెస్ పాలన





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 5**

మాజీ జెడ్ పి టి సి పాల్వంచ దుర్గ ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్,ఆదర్శ నగర్ గ్రామాల్లో జూలై 23 తేదీన వరదలు వల్లా నీట మునిగిన ఇండ్లు పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు కనీసం ఈరోజు వరకు బ్లీచింగ్ పౌడర్ , దోమల మందు పిచికారి చేయలేదని ఇంటి యజమానులు తెలిపారు.. మణుగూరు మండలంలో వరదలు వచ్చినప్పుడల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు నటిస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తారే తప్ప ఆ తర్వాత మళ్లీ కంటికి కనపడరని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని మణుగూరు మాజీ జెడ్ పి టి సి. పాల్వంచ దుర్గ ఆవేదన వ్యక్తం చేసారు. మణుగూరు మండలంలో 2024 సెప్టెంబర్ ఒకటో తేదీన వరదలు వచ్చినప్పుడు సుమారు రెండు వేల ఇళ్లు నీట మునగడం జరగ్గా, అందుకు ప్రభుత్వం 16500 రూపాయలు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. మండలంలో తిరిగి 2025 సంవత్సరం జూలై 23 తేదీన మళ్ళీ వరదలు వచ్చాయని, అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేసినట్టు ఫోటోలకు ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే కానీ నివారణ చర్యలు శూన్యమని ఆరోపించారు. మణుగూరు మండలంలో కట్టు వాగు, మేట్ట వాగు,కొడిపుజ్జుల వాగుల్లో పూడిక తీయడానికి సింగరేణి సంస్థ సి ఎస్ ఆర్ నిధులు 2021-2025 వరకు కోటి ఆరు లక్షల ఆరవై తొమ్మిది వేల రూపాయలు మంజూరు చేసిందని, ఆ నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాగులు, కాలువలు, డ్రైనేజీ ల పూడిక తీతల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనే సామెతలా పరిస్థితి ఉందన్నారు.వరదలు వచ్చినప్పుడల్లా ఇళ్లు నీట మునగడం వల్ల ప్రజలకు ఎంత ఆస్తినష్టం జరుగుతుందో ఒక్కసారి ఆలోచించాలని అధికారులను కోరారు. మణుగూరు మండలంలో కట్టు వాగు ,మెట్ట వాగు, కోడిపుంజుల వాగు, సైడ్ డ్రైనేజీ,ఆక్రమించిన వారి పై ఎన్నో సార్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ , భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ భద్రాచలం ఆర్.డి.ఓ తహశీల్దార్ మణుగూరు ,మున్సిపల్ కమిషనర్ లకు ఫిర్యాదు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. తక్షణమే పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు, అధికారులు స్పందించి డ్రైనేజీలు కాలువలు వాగుల్లో పూడికలు పూర్తి స్థాయిలో తీయించాలని అదే విధంగా సైడ్ డ్రైనేజీ కబ్జా చేసి నిర్మించిన భవనాలు ప్రహరీ గోడలు తొలగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలంగాణ హై కోర్టు ఆశ్రయించి కబ్జాలు చేసి ఆక్రమించిన భవనాలు ప్రహరీ గోడలు కూల్చడానికి ఆర్డర్ తీసుకుని వస్తాను అని చెప్పారు.

# చేనేతకు చేయూత

## హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని భరించాలని నిర్ణయం
## మగ్గాలకు 200, పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
## రూ. 5 కోట్లతో నేతన్నలకు త్రిఫ్ట్ ఫండ్
## చేనేత శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు
## జాతీయ చేనేత దినోత్సవం నుంచి నిర్ణయాల అమలు

**అమరావతి, నివాస్ న్యూస్ ఆగస్టు 5**




చేనేత రంగానికి ఊతమిచ్చేలా నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షించారు. చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు. వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు. మగ్గాలకు 200 యూనిట్లు.. అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరించేందుకు సిద్ధమైంది. చేనేత వస్త్రాలపై విధిస్తున్న జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే కేంద్రానికి చెల్లించనుంది. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని... తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలకు విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి...వన్ డిస్ట్రిక్..వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

# చిన్న ఆసరా పెద్ద అండ

## సంక్షేమంతో పాటు సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
## స్వచ్ఛందంగా వచ్చిన వచ్చిన వాళ్లే మార్గదర్శులు
## మార్గదర్శిగా మారిన అవనిగడ్డ పారిశుధ్య కార్మికురాలు
## హేమలతను ప్రశంసించిన సీఎం
## బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
## జీరో పావర్టీ 2029 నాటికి సాకారం - అదే మొదటి అడుగు
## ఆగస్టు 19 నుంచి పీ4 అమలు

**అమరావతి, నివాస్ న్యూస్**

ఆగస్టు 05 పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.




మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే

"బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్‌ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి." అని సీఎం సూచించారు.

ఉద్యమస్ఫూర్తిగా పీ4

"ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

# "ఏఐ" తో రాబోయే సవాల్లు

## ఉద్యోగాలకు భారీ ముప్పు.. ? చుంచు కుమార్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 5

కృత్రిమ మేధ (Artificial Intelligence - AI) రోజురోజుకు వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన జీవితాల్లో ఏఐ ప్రభావం విస్తృతమవుతుండగా, ఇది ఉద్యోగ రంగంపై పడే ప్రభావం గమనించదగ్గదిగా మారింది. ఈ అంశంపై చుంచు కుమార్, కంప్యూటర్ సైన్స్ – ఇంజినీరింగ్‌లో పరిశోధన చేస్తున్న విద్యార్థి, ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు:

"ఏఐ సాధారణ పనులను వేగంగా, ఖచ్చితంగా చేయగలదు. ఇది కొన్ని ఉద్యోగాలకు ముప్పుగా మారవచ్చు." ఏఐ వల్ల ప్రమాదంలో ఉన్న ఉద్యోగాలు

చుంచు కుమార్ విశ్లేషణ ప్రకారం – కింది రంగాల్లో ఏఐ ఇప్పటికే మానవ శక్తిని భర్తీ చేసే స్థాయిలో పని చేయగలగుతోంది:

టెలిసేల్స్ (Tele-sales) టెలి సపోర్ట్ (Customer Support) సాధారణ స్థాయి కోడింగ్ పనులు ఎంట్రీ లెవల్ అకౌంటింగ్

పారాలీగల్ (Paralegal) సహాయక పనులు

ఈ ఉద్యోగాలు ముందస్తు ప్రోగ్రామింగ్ ద్వారా ఏఐ మోడళ్లతో నిర్వహించగలగడం వల్ల, మానవ వినియోగం తగ్గే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు.

సవాళ్లగా నిలిచే రంగాలు

అయితే, ప్రతి రంగాన్ని ఏఐ భర్తీ చేయగలదు అనుకోవడం తప్పు. ప్రస్తుతం ఏఐకి సవాలుగా ఉన్న పనులు:

గంభీరమైన కోడింగ్ / విశ్లేషణ పనులు

సృజనాత్మక రచన, డిజైన్, స్ట్రాటజిక్ డెవలప్మెంట్

నైతిక నిర్ణయాలు, భావోద్వేగ సంబంధిత ఉద్యోగాలు

సమగ్రంగా సమాజాన్ని అర్థం చేసుకొని చేసే నిర్ణయాత్మక పనులు

ఏఐ – అభివృద్ధి చెందుతున్న దేశాలకు వరమా?

చుంచు కుమార్ అభిప్రాయం ప్రకారం, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏఐను ప్రయోజనంగా మార్చుకునే అవకాశం ఉంది – ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో. ఏ ఐ వల్ల మానవ వనరుల కొరతను పూడ్చడానికి సహాయపడొచ్చు.

బిల్ గేట్స్ కూడా ఇదే సూచించారు:

"ఏఐ వినియోగాన్ని నేను ఆశ్చర్యంగా చూస్తున్నా. దీన్ని సానుకూలంగా ఉపయోగిస్తే, మానవాళికి ఇది వరంగా మారుతుంది."

గతం - రొబోటిక్ టెక్నాలజీ బ్లూ కాలర్ ఉద్యోగాలకు...

ప్రస్తుతం - ఏఐ వైట్ కాలర్ ఉద్యోగాలకు!లిలి

గతంలో రొబోట్స్ గార్మెంట్స్, ఆటోమొబైల్ లాంటి రంగాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలను ప్రభావితం చేశాయి. ఇప్పుడు ఏఐ ద్వారా వైట్ కాలర్ ఉద్యోగాలు



ప్రమాదంలో పడే అవకాశముంది. ఇది ఒక్క ఉద్యోగి జీవనోపాధినే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనే మార్పుకు నాంది కావొచ్చు.

ముందస్తు సిద్ధతే మార్గం

చుంచు కుమార్ సూచన:

"ఏఐ వస్తోంది. దీన్ని నిరోధించలేం. కాబట్టి... మార్పును అంగీకరించి, నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే మార్గం."

ఉద్యోగులు Reskilling చేయాలి

విద్యా వ్యవస్థలు AI-Ready Curriculum రూపొందించాలి

ప్రభుత్వాలు, సంస్థలు AI వృద్ధి - నియంత్రణలో సమతుల్యత పాటించాలి

ఏఐ – ఇది ఓ సాధనం. దీనిని ఎలా వాడతామన్నదే భవిష్యత్ నిర్ణయిస్తుంది. ఉద్యోగాల కోసం పోరాడటానికి మార్గం – మార్పునే అంగీకరించి, నూతన నైపుణ్యాలతో మానవ మేధస్సును మరింత మెరుగుపరచడమే! జ్ఞానం ఎప్పుడూ మానవ మేధస్సులోనే ఉంటుంది. ఏఐ వచ్చిందని... మానవత ను మరవకండి!

# రైతులకు సబ్సిడీల పంపిణీలో పారదర్శకత

## బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని తీసుకురావాలని లోక్‌సభలో డిమాండ్ ఎంపీ డా. కడియం కావ్య

ఢిల్లీ ప్రతినిధి ఆగస్టు 5 (నివాస్ న్యూస్ ప్రతినిధి):

రైతులకు సబ్సిడీలు, భూ హక్కుల పరిరక్షణ వంటి కీలక అంశాల్లో పారదర్శకత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వెంటనే అమలు చేయాలంటూ వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు లోక్‌సభలో గళమెత్తారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,

"వరంగల్ జిల్లాలో భూ రికార్డుల డిజిటలైజేషన్‌తో పాటు, బ్లాక్‌చెయిన్ ఆధారిత వ్యవస్థను అమలు చేస్తే రైతులు మోసపోకుండా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నేరుగా పొందగలుగుతారు" అని వివరించారు.

కేంద్రానికి కీలక ప్రశ్నలు

ఈ అంశంపై ఆమె కేంద్ర గ్రామీణాభివృద్ధి – కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారిని ప్రశ్నించారు:

తెలంగాణలో బ్లాక్‌చెయిన్ పైలట్ ప్రాజెక్టులైనా ఉన్నాయా?

ఈ టెక్నాలజీ అమలుకు ఏమైనా సమయరేఖ ఉందా?

మంత్రి లిఖితపూర్వక సమాధానం:

ప్రస్తుతం దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం (DILRMP) అమలులో ఉన్నప్పటికీ, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆ ప్రోగ్రామ్‌లో భాగంగా లేదని చెప్పారు. దీన్ని ఎప్పుడు అమలు చేస్తామన్న దానిపై స్పష్టత ఇప్పటికి లేదని పేర్కొన్నారు.

బ్లాక్‌చెయిన్ వల్ల రైతులకు ప్రయోజనాలు

ఎంపీ డా. కడియం కావ్య గారు కేంద్ర సమాధానంపై స్పందిస్తూ:

బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ద్వారా భూ రికార్డులు నిర్బంధితంగా, నకిలీలకు అవకాశం లేకుండా నిర్వహించవచ్చని,

రైతులకు సబ్సిడీలు నేరుగా అందేలా అర్హత ఆధారంగా పంపిణీ సులభమవుతుందని,



ప్రభుత్వ పథకాల అమలులో స్పష్టత, వేగం పెరుగుతుందని స్పష్టం చేశారు.

కేంద్రం స్పందించాలి: ఎంపీ డిమాండ్

ఈ ఆధునిక సాంకేతికతను దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయవచ్చని పేర్కొన్న ఎంపీ,

"రైతులకు నిజమైన మద్దతు కావాలంటే, కేంద్రం బ్లాక్‌చెయిన్ అమలుపై చర్యలు తీసుకోవాలి" అని హితవు పలికారు.

ఇలాంటి ఆధునిక పరిజ్ఞాన వినియోగంతో భారత వ్యవసాయ రంగం సరికొత్త దిశగా ప్రయాణించవచ్చు.

# అనుకున్నది సాధించిన ములుగు అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క చేసిన సుదీర్ఘ పోరాటం ఫలించింది. ఆమె నియోజకవర్గమైన ములుగు జిల్లా అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ములుగు అభివృద్ధికి గట్టిగా కృషి చేస్తున్న సీతక్క కేబినెట్ సమావేశంలో తన ప్రతిపాదనలను బలంగా వినిపించారు. అటవీశాఖ పచ్చజెండా ఊపడంతో, ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధికి సీతక్క నాయకత్వంలో బలమైన పునాదులు పడ్డాయి. ఇది గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమైన మైలురాయిగా చెప్పవచ్చు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లా ప్రజల చిరకాల కోరికలు నెరవేరుస్తున్నట్లు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల, దుబ్బగూడెం వరకు కొత్త రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించాయి. ఈ రోడ్లు గిరిజన ప్రాంతాలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచి, వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేస్తాయన్నారు. ఆరోగ్య రంగంలోనూ ములుగుకు శుభవార్త అందింది. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చింది. ఈ ఆసుపత్రి నిర్మాణంతో ఎంతో మంది గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్యం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా, తాడ్వాయి, ఏటూరు నాగారం ప్రాంతాల్లో ఏపీ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలను మంజూరు చేసినట్లు సీతక్క తెలిపారు. ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు.. ములుగు జిల్లాను ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి దోహదపడుతుందనీ అన్నారు. ఏదేమైనా మంత్రి సీతక్క నాయకత్వంలో తన నియోజకవర్గాన్ని ములుగు చరిత్రలో ఎవరు ఊహించనంతగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారు.



# ఓ మహిళా శక్తి !

## ఓ దళిత నాయకత్వానికి నూతన శకం..!

## బుస్సా శారద జెడ్పిటిసి అభ్యర్థిగా - ఓ కొత్త అధ్యాయం!

పెద్దపల్లి – ప్రత్యేక ప్రతినిధి, నివాస్ న్యూస్ ఆగస్టు 5:

తెలంగాణలో సామాజిక న్యాయానికి ప్రతీకగా, దళిత మహిళా శక్తికి ప్రాతినిధ్యంగా బుస్సా శారద గారు ఎలిగేడు జెడ్పిటిసి (ఎస్సీ) స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున అధికారిక అభ్యర్థిగా ఎంపిక కావడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఇది కేవలం రాజకీయ ప్రకటన కాదు నిస్వార్థ సేవకు ప్రజాస్వామ్య రూపంగా మారిన ఆది అడుగు.

మాదిగ సామాజిక వర్గానికి చెందిన బుస్సా శారద , గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారత కోసం అసంఖ్యాక పోరాటాలు చేసి, సేవా కార్యక్రమాలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఇప్పుడు అదే సేవను రాజకీయ రంగంలోకి తీసుకొచ్చి, ప్రజల కోసం మరింత సమర్థంగా నిలబడేందుకు సిద్ధమవుతున్నారు.

"నాకు పదవి కాదు... ప్రజల గుండెల్లో స్థానం కావాలి. రాజకీయాలు నా కోసమే కాదు... సమాజం కోసం ఓ శక్తివంతమైన వేదికగా కాంగ్రెస్ పార్టీని నేను చూడుతున్నాను," అంటూ ఆమె ప్రజలతో నిండు మనసుతో మాట్లాడారు.

"కాంగ్రెస్ – అన్ని వర్గాల కోసమే, ఆశయాల వేదిక" – బుస్సా శారద

ఈ అభ్యర్థిత్వానికి మద్దతుగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు , రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నేతలు కలిసి అండగా నిలిచారు. దీనికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

"గాంధీ, ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఆశయాలే నాకు ప్రేరణ. కార్యకర్తల ప్రేమ, ప్రజల నమ్మకమే నాకు బలమైంది. ఈ నమ్మకానికి నేను సేవతో సమాధానం చెబుతాను," అని ఆమె తెలిపారు.

తెలంగాణకు మార్పు కావాలంటే కాంగ్రెస్ ఒక్కటే మార్గం!

గత పాలనలతో నిరాశకు లోనైన దళితులు, బహుజనులు, మైనారిటీలు, మహిళలకు నిజమైన మార్గదర్శకంగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తోంది. ఈ అభ్యర్థిత్వం దానికి ప్రత్యక్ష ఉదాహరణ. ఇది కేవలం ఓ టికెట్ కాదు– సామాజిక న్యాయానికి ఓ సెలెబ్రేషన్.

"గెలవాలనే తపనతో కాదు ప్రజల హృదయాల్లో నిలవాలనే నిబద్ధతతోనే ఈ బాట పట్టాను. ఇది నాకు మరొకటి కాదు, సేవకు ఇచ్చిన కొత్త రూపం," అని ఆమె వినయంగా చెప్పారు.

"ప్రజల ఆశీర్వాదమే ఆయుధం – మహిళల సాధికారతే నా లక్ష్యం"

సామాన్య మహిళల బాగుకోసం తన శక్తిని వినియోగించాలనే సంకల్పంతో బుస్సా శారద ప్రజలను ఉద్దేశించి శక్తివంతమైన పిలుపునిచ్చారు:

"మీ ఆశీర్వాదంతో అధిక మెజారిటీతో గెలిపించండి– దళితుల హక్కులు, మహిళల సాధికారత, గ్రామాభివృద్ధికి నా శక్తి అంకితమవుతుంది."

ఒక వ్యక్తి విజయం కాదు – ఓ సమాజ విజయం కావాలి!

ఆమె అభ్యర్థిగా వచ్చినది తనకు పదవి రావాలనే కోరికతో కాదు – కాంగ్రెస్ ఆశయాలపై నమ్మకంతో. ఆమె నాయకత్వం మహిళలకు, దళితులకు, యువతకు ఆశ చూపే దీపస్తంభంగా మారుతోంది.

"నన్ను నడిపించిన కార్యకర్తలకు, నాకు మార్గనిర్దేశం చేసిన నాయకులకు, నన్ను విశ్వసించిన ప్రజలకు పేరుపేరునా



నమస్కారం. మీ ఆశీర్వాదమే నాకు విజయబాట, మీ విశ్వాసమే నా ప్రయాణం," అని ఆమె స్పష్టం చేశారు.

ఒక అభ్యర్థిత్వం కాదు – సమాజానికి సందేశం!

తెలంగాణ రాజకీయ చరిత్రలో ఇది ఒక మైలురాయి. ఒక దళిత మహిళకు జెడ్పిటిసి టికెట్ ఇవ్వడం– ఇది ప్రజల ఆకాంక్షలకు స్పందన. ఆమె కేవలం అభ్యర్థి మాత్రమే కాదు – ఆమె ఓ ఆశా చిహ్నం, మార్పు ప్రతీక.

ఈ గెలుపు ఆమె ఒక్కరికి కాదు– లక్షలాది మహిళలకు, వంచిత వర్గాల ఆశలకే గెలుపు.

విజయం వెలుగుతుంది– సమానత్వానికి దారితీయబోతుంది– ఆమె చేతుల మీదుగా ఓ నూతన శకం ప్రారంభమవుతుంది.

# ఏపీలో ఆ ఉద్యోగులకు గుడ్ న్యూస్! త్వరలోనే ప్రమోషన్స్ ఫైనల్ లిస్ట్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మెమో విడుదలైంది. ఇందులో గ్రేడ్–6 నుంచి గ్రేడ్–3 వరకూ ఉన్న కార్యదర్శులకు త్వరలో ప్రమోషన్స్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు సీనియారిటీ జాబితాలను తయారుచేయాలని ఆదేశించారు. ఆగస్ట్ 5వ తేదీ వరకు సమాచారాన్ని సేకరించి, ఆగస్ట్ 7న తాత్కాలిక జాబితాను విడుదల చేయనున్నారు.

అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత, ఆగస్ట్ 27న ఫైనల్ జాబితా ప్రకటించే అవకాశం ఉంది. అధికారుల లక్ష్యం ఈ నెలాఖరులోగా ప్రమోషన్ ప్రక్రియను పూర్తి చేయడం. గతంలో గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసిన అనంతరం గ్రేడ్–5, గ్రేడ్–6 కార్యదర్శుల పదోన్నతుల విషయంలో చాలా గందరగోళం నెలకొంది. ముఖ్యంగా ఐదేళ్లుగా ఒకే కేడర్‌లో ఉన్న ఉద్యోగులకు నిరాశ ఏర్పడింది.

గ్రేడ్–5 కార్యదర్శులకు సరైన డ్రైవింగ్ అథారిటీ లేకపోవడం వల్ల అధికార పరంగా కూడా కొన్ని సమస్యలు ఎదురయ్యాయి.

ఇదే సమయంలో గ్రేడ్–6 కార్యదర్శులుగా పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లకు మాత్రం అధికారాలు ఇచ్చారు. దీంతో సమర్థవంతమైన పదోన్నతుల కోసం అధికారులు తాజా చర్యలు ప్రారంభించారు.

ఈ ప్రమోషన్ ప్రక్రియ పూర్తవడం ద్వారా, పంచాయతీ కార్యదర్శుల నైపుణ్యాన్ని వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. అలాగే, వ్యవస్థలో సమర్థత పెరుగుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో స్థానిక పరిపాలన మరింత గట్టిగా ముందుకు సాగేందుకు ఇది కీలకమైన అడుగుగా మారనుంది.

# దేశంలో జరిగే అన్ని ఎన్నికలకు బ్యాలెట్ పద్ధతి కేటీఆర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 5

దేశంలో ఇకపై జరిగే అన్ని ఎన్నికల్లో బ్యాలెట్ పద్ధతి అనుసరించాలని ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. కారు గుర్తును పోలి ఉన్న పార్టీ గుర్తులను తొలగించాలని ఈసీని కోరామని చెప్పారు.